తీన్మార్
తెలుగు దినపత్రిక

## మన గుండెను మనం కాపాడుకుందాం

హార్ట్ ఎటాక్ గుండె నొప్పి -ఛె స్ట్ పెయిన్ ..ఇలా ఏ పేరుతో పిలిచినా ఇవన్నీ ఉన్నపళంగా మనిషి ప్రాణాలు తీసేవే. ఇలాంటిరోగాలతో ఆకస్మికంగా ప్రాణాలు వదలడం అనేది గతంలో అరవై ఏళ్ళు దాటిన వారిలో ఎక్కువగా ఉండేది.ఇప్పుడు ముప్పయి,నలభై ఏళ్ళ వయసుగల యువతీ యువకులు ఈ కారణాలతో ఉన్నట్టుండి కుప్పకూలుతున్నారు.ఇందుకు కారణం ముూరిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు,తదితర కారణాలను వైద్యులు చెబుతున్నారు.రెండేళ్ళ క్రితం వచ్చిన కరోనా తర్వాత మన జీవన విధానంలో చాలా మార్పులు తెచ్చింది.ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు వచ్చాయి.కరోనా పోయినా ఆ జీవన విధా నం,అలవాట్లు మనల్నివిడిచి పెట్టడం లేదు.దానికి తగినట్టు సామాజిక మాధ్యమాల ప్రభావం వయసుతో నిమిత్తం లేకుండా అందరి మీదా పని చేస్తోంది.ఉదయం లేస్తూనే కాఫీ తాగే అలవాటు మాదిరి బదులు సెల్‌ఫోన్‌ని చేతుల్లోకి తీసుకుని తమకు కావల్సిన ప్రోగ్రామ్‌ల కోసం అన్వేషణ అనేది ప్రబలిపోయింది. మనగుండెను కాపా డుకుందాం అనే నినాదంతో కార్యక్రమాలు వస్తున్నా యంటే గుండెపోటు సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే సస్పెన్స్, థ్రిల్లర్ కథలు, ఇతరకార్యక్రమాల కోసం అన్వేషణ జరవడం నిత్యకృత్యమైంది.గతంలో నిద్ర లేవగానే ఏరోజుకారోజు కార్యక్రమాలను సమీక్ష చేసుకునేవారు.ఈరోజు ఎవరిని కలవాలి?ఏయే ప్రాంతా లకు వెళ్ళాలి? అనే అంశాలపై పునశ్చరణ చేసుకునే వారు.ఇప్పుడు అలాంటివేమీలేవు.సామాజిక మాధ్య మాల్లో చానల్స్‌ని వరుసపెట్టి తిప్పేసి సంచలనాల కోసం ఎదురు చూడటం అలవాటైంది.దీంతో మనిషిలో టెన్షన్ పెరిగి పోతోంది. చదివే వార్తలు, చూసే దృశ్యాలతో బీపీ మరింత పెరిగి పోతూ ఉంటుంది.మన పూర్వీకులు అలవాటు చేసిన పద్దతులకు స్వస్తి చెప్పి ఆధునిక జీవన విధానాన్ని అలవర్చుకున్న తర్వాతనే ఇలాంటి దుస్థితి ఎదురవుతోంది. మన పెద్దలు ఎలాంటి సంచలనాత్మక వార్త, లేదా సమాచారం విన్నా నిండుకుండ తొణకనట్టు గా ఉండేవారు.మంచి,చెడు అనే తేడాలేకుండా అన్ని వార్తలను సమానంగా స్వీకరించడం ద్వారా మనిషి తనను తాను అదుపు చేసుకోవచ్చు. అలాగే, ఆలోచనలు అవధులు దాటుతుండటంవల్ల కూడామనిషిలో ఆందోళనలు పెరుగుతున్నాయి.అందుకే నడుస్తున్న వారు ఉన్నట్టుండి పడిపోవడం,వాహనాలు స్టార్ట్ చేసే వారు కుప్పకూలి పోవడం,బస్సు ఎక్కుతూ పడిపో వడం వంటి సంఘటనలు ఈ మధ్య ఎక్కువ అవుతు న్నాయి. బస్సు డ్రైవర్లకు ఈ మధ్య గుండెపోట్లు తరచూ వస్తున్నాయి. సకాలంలో బస్సును పక్కకుతీసి ఆపుతూ ఉండటం వల్ల ఈ మధ్య కొన్ని ఘోరమైనప్రమాదాలు తప్పిపోయాయి. అలాగే, విమానాల్లో పైలట్లకు ఉన్నపళంగా స్ట్రోక్ రావడంతో కో పైలట్‌లు అప్రమత్తమై ప్రమాదాల నుంచి ప్రయాణీకులను రక్షించిన సంఘటన లున్నాయి. ఇప్పుడు ఉదహరించిన సంఘటనలన్నీ ముప్పయి,నలభై ఏళ్ళ వయసు గల విషయంలోచోటు చేసుకున్నవే.దీనికి కారణాలపై నలుగురూ,నాలుగు రకాలుగా చెప్పుకోవడాన్ని చూస్తున్నాం. ఇప్పుడు తిండి అలాంటిది,ఇప్పుడు వడ్లు,పప్పు ధాన్యాలు కృత్రిమ ఎరువులతో పండిస్తున్నారు.వాటిలో జీవం ఏముం టుంది?అందుకే చిన్న వయసు వారు కూడా పడిపోతు న్నారంటూ పాత కాలం వారు విశ్లేషణలు ఇస్తుంటారు. పోషకాహార లోపం వల్లనే ఇలాంటి ఘటనలు సంభవిస్తు న్నాయని వైద్యులు పేర్కొంటూ ఉంటారు.మనం తీసుకునే ఆహారంలో పోషకాహారాలెన్ని ఉన్నాయో తూకం వేసుకుని సరిచూసుకునేవారెందరు ? అలా చూసుకోవడానికి ఎవరికైనా వ్యవధి ఎక్కడుంది? ఉద యం లేచింది మొదలు రాత్రి పడుక్కునే వరకూ పరుగుతోనే జీవితం.ఆధునిక ప్రపంచంలో పెరిగిన పోటీ అందుకు కారణం.ఎంత పరుగు తీసినా సమ యానికి ఆఫీసుకు చేరుకోగలమా? లేదా అనే టెన్షన్ మనిషిలో పెరుగుతూ ఉండటం వల్ల ఉన్నపళంగా గుండె ఆగిపోవడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకుం టున్నాయి. టెలివిజన్ చానల్స్‌లో మనుషుల్లో ఆరోగ్య స్పృహ పెంచేందుకు వివిధ కార్యక్రమాలను రోజూ ప్రసారం చేస్తుంటారు.తాము ఆరోగ్యంగా ఉన్నామనీ, అవి తమకు అవసరంలేదని యువత చానల్స్ తిప్పేస్తూ ఉంటారు. ఆ కార్యక్రమాల్లో కూరగాయలు, మాంసం, తదితర ఆహార పదార్థాల్లో ఏయే విటమిన్లు ఉన్నాయో, వాటి ఉపయోగాలేమిటో విడమర్చి చెబుతూ ఉంటారు. ఆ కార్యక్రమాల్లో పాల్గొనేది అనుభవం ఉన్న వైద్యలే కానీ, వారు చెప్పే విషయాలను నోట్ చేసుకుని ఆ యా విట మిన్లు గల ఆహార పదార్థాలను మాత్రమే సేవిం చాలన్న నిర్ణయం తీసుకున్నా, ఒకటి రెండు రోజులు ఆ పద్దతులను పాటించి,మళ్ళీ మామూలు ధోరణిలో మనిషి జీవనం సాగుతున్నప్పుడు ఆరోగ్య సూత్రాలు ఎన్ని విన్నా ఏమిటి ప్రయోజనం? కరోనా తగ్గినా దాని ప్రభావం కారణంగానే ఉన్నపళంగా మనుషుల్లో అలసట,తలతిరిగి పడిపోవడం వంటివి రావడానికి కారణమన్న వాదనలో అసత్యం లేకపోవచ్చు.మన చుట్టూ ఉన్న వాతావరణ ప్రభావం కూడా మన ఆరోగ్యంపై పని చేస్తూ ఉంటుంది. ఉన్నపళంగా గుండెపోటు వస్తే కార్డియాక్ రిసిటేషన్ (సీపీఆర్) ద్వారా మనిషిని కాపాడవచ్చని ఇటీవల పలు సంఘటనల ద్వారా రుజువు అయింది. వాకింగ్‌కి వెళ్ళినా, వ్యాహ్యాళికి వెళ్ళినా అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల దాని ప్రభావం గుండెపై పని చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మంచి గాలి,మంచి వాతావ రణం, ఆందోళనలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నించడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్న పెద్దల మాట చద్ది మూట.

# తెలంగాణ అంత కేటీఆర్ కేసీఆర్ ఓడిపోవాలి అంటున్నారు

- మహా మహా మేధావులు ఓడిపోయారు నువ్వు ఒకలెక్కన కేటీఆర్...
- శిరస్సు వంచి మొక్కుతున్న కేకే మహేందరన్న తీన్మార్ మల్లన్న ఒక్కటే ఓటు వేసి గెల్పించండి
- సిరిసిల్లా చాలా చరిత్ర కలిగిన జిల్లా





రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 23(తీన్మార్ న్యూస్): సిరిసిల్ల నియోజకవర్గ పర్యటనలో భాగంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఇక్కడ అభివృద్ధి జరిగిందని నిత్యం రాష్ట్రవ్యాప్తంగా తిరిగి చెబుతున్న కేటీఆర్ కు సవాల్ విసురుతూ అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏంటో చెప్పాలని దళితులపై థర్డ్ డిగ్రీ ఘటనపై స్పందించని కేటీఆర్ ఉండేదుకు ఉండక ఎందుకని వాళ్ళు సంసారానికి పనికిరాకుండా పోయారని ఇక్కడొక చిన్న పుకారు సృష్టించి తీన్మార్ మల్లన్న సిరిసిల్లలో పోటీ చేస్తున్నాడని మహేందర్ అన్న మల్లన్న ఒకటే అని ఇక్కడి ప్రజలకు చైతన్యం లేదంటూ అనుకుంటున్న కేటీఆర్ క్ ఓటర్ల యొక్క హక్కులతో అతనికి బుద్ధి చెప్పాలని రాష్ట్రంలో ఎక్కడ ఎవరిని అడిగినా కాంగ్రెస్ పార్టీకిహా ఓటు వేస్తామని అంటున్నారు. రైతు బీమా సచ్చినంక ఇచ్చే కన్నా రైతు భరోసా కింద కాంగ్రెస్ కల్పిస్తున్న అభివృద్ధి చూడాలి. రైతు రాజ్యం అంటున్నావు 80 వేల మంది రైతులు ఎలా చనిపోయారు. ఇక్కడి రోడ్ లపైన పెట్టిన సీసీ కెమెరాలు కేవలం పార్టీ కి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు కట్టకుండా ధర్నాలు చేయకుండా పెట్టుకున్నావు గతంలో ఎన్టీఆర్ రెండు కిలోలకే బియ్యం ఇచ్చినా కూడా కల్వకుర్తిలో ఒక అనామకుడి చేతిలో ఓటమిపాలయ్యాడు అంతకన్నా నువ్వు పెద్ద వీరుడు ధీరుడు ఏం కాదని నీ అటువంటి నియంత పాలన నికృష్టపాలన సిరిసిల్ల ప్రజలు చేసుకున్న కర్మ అని ఫోన్ చేస్తే పది నిమిషాల్లో కలిసే కేకే మహేందర్ రెడ్డి గొప్ప అని పోలీస్ వ్యవస్థ, గుండా వ్యవస్థ ఒకచేత్తో నడుపుతున్నావ్ సిరిసిల్లా బాలికల వసతి గృహంలో అకృత్యాలు క్యూ న్యూస్ బయట పెడితేహా ఏం చర్యలు తీసుకున్నావో చెప్పాలని, బయట పెడితే నీ బావ అయినటువంటి చీటీ నర్సింగారావు రెండు లక్షల రూపాయల తోటి లోపకారి ఒప్పందం చేసుకొని నీరు కార్చావు. ప్రభుత్వ పాఠశాలలు మొత్తం మారాయి అంటున్నావు నీ కొడుకు ఎక్కడ చదువుతున్నాడు మా పిల్లలు ఎక్కడ చదువుతున్నారో చెప్పాలని ఇంట్లో దొంగతనం చేసి ఇంటి యజమానికె డబ్బులుహా ఇస్తున్నావు. ఇటువంటి సంగతులు తెలుసుకోని ఓటర్లు నీకు త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారు మళ్ళీ గెలిస్తే ఇంట్లో ఉన్న బోల్లు బోకెలు మాయం చేస్తాడుహా లేనోడిని దోసి ఉన్నోడికి పెడుతున్నావు. రైతుబంధు పరిమితి 5 ఎకరాలకు కుదించాలి కష్టం చేసి రైతులు దగ్గర ఉన్న సొమ్మునంత వైన్సు లహా రూపంలో లాక్కుంటున్నావు. 50/- ఉన్న కోటర్ సీసాను 200/- చేశావు పండగల ముందు రోజు ఇచ్చి వాటిని వైన్స్ లాల్లో తాగడానికిఉపాయం చేశావు. దేశంలో 24 గంటలు కరెంట్ అంటున్నావు బాయికాడి బిల్లును కూడా వసూలు చేస్తున్నావు ఎవరి సొమ్ము ఎవరు తింటున్నారో ఆలోచించుకో కేసీఆర్, కేటీఆర్ ప్రజల జీతగాళ్లు ఓటర్లు యజమానులు, ప్రతి మహిళకు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా రాష్ట్రమంతా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం తల్లి సోనియమ్మ 500 కే సిలిండర్ ప్రకటించింది. ఇవ్వకుంటే కేకే మహేందర్ రెడ్డి కి ఫోన్ చేసి అడుగండి చిన్న గుండు పిన్ను నుండి పైనఉన్న ధరలను పెంచావు దళిత బంధు,బీసీ బంధు నీ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చుకున్నావు చింతమడకలో ప్రతి ఒక్కకుటుంబానికి 10 లక్షల రూపాయలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇచ్చావు నిహాగురించి తెలువక నిన్ను గెలిపించారు. చెట్టుకు కట్టేసి కొట్టారు గుర్తులేద ఇక్కడి ప్రజలను మోసంచేశావ్ చింతమడక ప్రజలకి ఒక న్యాయం సిరిసిల్ల ప్రజలకు ఒక న్యాయమా పక్కనున్న వేముల గుడి నుండి 5 కోట్లు దొంగలించి కామారెడ్డి లో ని ఎన్నికల కొరకు పెట్టుబడి పెట్టుకుంటున్నారు. తెలంగాణలో ఎక్కడికెళ్లిన ప్రజలలో సిరిసిల్ల నడిబొడ్డున కేకే గెలవాలని కోరుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల కరెంటు ఉచితంగా సరఫరా చేస్తాం సిరిసిల్లలో పిల్లలకు గంజాయి అలవాటు చేస్తున్నావు అని రాష్ట్రం మొత్తం అంటున్నారు.

లోకల్ నాయీమ్ చెప్పేసి అంటు న్నారు తెలంగాణ ప్రజల రక్తం తాగుతారు ఇసుక, మట్టి ,భూములు అన్ని అమ్ముకుంటు న్నావు అంకిరెడ్డి పల్లెలో కేసీఆర్ నిహా1973 సంవత్సరంలో చెట్టు కట్టేసి కొట్టారుహా ఆ గ్రామ నాయకుడు కేసీఆర్ నమ్ముకో ఉన్నదమ్ముకో అని కేకే ప్రాణాలకు తెగించి తెలంగాణ

ఉద్యమంలో ఢిల్లీకి వెళ్లి కొట్లాడడూ టికెట్టు చివరి సమయంలో ఆయనను మోసం చేసి నీ కొడుకు ఇచ్చుకున్నావు ఇది మీ కుటుంబ పాలనకు నిదర్శనం కాంగ్రెస్ గెలిచిన వెంటనే 1వ తారీఖు నాడు ప్రతినెల మహిళకు 2500 రూపాయలు ఇప్పిస్తా వడ్లమద్దత్తు ధర 2700 కు పెంచుతాం ఆరోగ్యశ్రీ కార్డు ఇచ్చి ఏ హాస్పిటల్ లోనైనా 10 లక్షల వరకు ఉచిత చికిత్స లు చేస్తాం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతాం అని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు నోటిఫికేషన్లు వేస్తాం మా పిల్లల గొర్రెలు, బర్రెలు కాసుకోమన్నావు కావాల్సింది ఉద్యోగాలు సిరిసిల్లలో శిరస్సు వంచి మొక్కుతున్న కేటీఆర్ ఓడించాలి డబ్బులు మద్యం ఒఅంచ అన్నావ్ ఎవరికి ఇవ్వలేదో చెప్పాలి అని ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డడూ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి, క్యూ న్యూస్ సుదర్శన్, టోనీ, చోటు, తదితరులు పాల్గొన్నారు.

# పట్నంలో తగ్గిన కమలం జోరు

- ఎన్నికల ప్రచారంలో వెనుకబడ్డ దయానంద గౌడ్
- దయానంద్ తీరుతో కార్యకర్తల్లో అసంతృప్తి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిజెపి పార్టీ నోముల దయానంద్ గౌడ్ కి టికెట్ కేటాయించిన రోజు నుండి ఇప్పటివరకు బిజెపి క్యాడర్ లో ఒక రకమైన అసంతృప్తి ఏర్పడ్డది. బిజెపి నాయకులను, కార్యకర్తలను పార్టీని ఏకం చేసి ముందుకు నడిపించి బిజెపి గెలుపునకు కృషి చేయడంలో నోముల దహనంద్ గౌడ్ విఫలమయ్యారని కార్యకర్తల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దయానంద్ గౌడ్ వ్యవహరిస్తున్న తీరు నచ్చక కొంతమంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యకలాపాలకు, ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కొంతమంది సీనియర్ నాయకులు నోముల దయానంద్ గౌడ్ కి సలహాలు సూచనలు ఇచ్చిన తన వైఖరి తీరు మారడం లేదని చెప్పకనే చెబుతున్నారు. మరోవైపు అధికార పార్టీ బిఆర్ఎస్ ప్రచారంలో కారు స్పీడులో దూసుకుపోతుంది. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రచారంలో పార్టీ చేరికలతో దూసుకుపోతుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి అధిష్టానం సూచన మేరకు ప్రచారంలో పాల్గొన్న నామమాత్రంగానే ఉంటున్నారు. ప్రచారానికి కొంతమంది సీనియర్ నాయకులు దూరంగానే ఉంటున్నారు. కొంతమంది ప్రచారంలో పాల్గొన్న అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ప్రేమ ఉన్న దయానంద్ గౌడ్ వ్యవహార తీరితో అసంతృప్తిగా ఉన్నారు. ఇబ్రహీంపట్నంలో బిజెపి గెలుపు ప్రశ్నార్థకంగా మారిపోయింది. కొంతమంది నాయకులు గెలుపు ఏమో గాని ఉన్న పార్టీ క్యాడర్ ఓట్లు మరో పార్టీకి వేయకపోతే చాలు అనే స్థితిలో బిజెపి పార్టీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు.


# మల్ రెడ్డి రంగారెడ్డి కే మా ఓట్లు

- ఏకగ్రీవ తీర్మానం చేసిన రాయపోల్ వడ్డెర కులస్తులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామం నుండి వడ్డెర కులస్తులు అందరు ముకుమ్మడిగా భార్య పిల్లలతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ మేమందరం మల్ రెడ్డి రంగారెడ్డి కి ఓట్లు వేయాలి అని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు. మా కుల దేవత దగ్గర మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేసి గ్రామం లో నుండి బయలు దేరాము అన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి సంతోషం వ్యక్తమ్ చేశారు. వడ్డెర కులస్తులకు అందరికి ఎల్లవేళలా అండగా ఉంటా అని భరోసా కల్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మంఖాల దాసు, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంఖాల కరుణాకర్, మాజీ వార్డు సభ్యులు హెచ్ నరేందర్, మూర్తి జంగారెడ్డి, వార్డు సభ్యులు ఎడమ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోమల మల్లేష్, బాసిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సూర్యాపేట మార్కెట్ కి సెలవు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(తీన్మార్ న్యూస్): సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం ఎక్కువగా వచ్చినందున నేడు మార్కెట్ కి సెలవు ప్రకటించనైనదని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి ఎండి పసియుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్త రైతు సోదరులకు, కమీషన్ దారులకు, ఖరీదుదారులకు, హమాలీ, దడువాయి, స్వీపర్, ఆడకూలీలకు తెలియజేయునది ఏమనగా! మార్కెట్ యార్డుకు అధిక మొత్తములో ధాన్యము రాబడులు వచ్చినందున ఎగుమతుల దృష్ట్యా, వర్షము వచ్చే అవకాశమున్నందున (నేడు) శుక్రవారం రోజున మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించనైనది. కావున రైతు సోదరులందరూ మీ వ్యవసాయ ఉత్పత్తులను నేడు మార్కెట్ యార్డుకు తీసుకురాకూడదని తెలియజేయుచున్నాము. అదేవిధముగా రేపు (శనివారం) మార్కెట్ యార్డునకు వచ్చే సరుకులను నేడు రాత్రి 1.00 గంటల తరువాత మాత్రమే మార్కెట్ యార్డులోనికి అనుమతించబడును. కావున ఇట్టి విషయమును గమనించి మార్కెట్ యార్డు సజావుగా నడుచుటకు సహకరించాలని కోరారు.

## నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు



చొప్పదండి, : రాష్ట్ర ప్రభుత్వం 2017లో ప్రతి నియోజకవర్గ కేంద్రానికి ఒక మినీట్యాంక్ బండ్‌ను మంజూరు చేసింది. ఆ సమయంలో నియోజకవర్గ కేంద్రమైన చొప్పదండిలోని కుడి చెరువును కాదని రెవెల్లి పెద్ద చెరువును 6 కోట్ల 55 లక్షల రూపాయలతో మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేశారు. ఈ నిధులతో చెరువులోని పూడిక మట్టిని తొలగించి కట్టను బలపరిచారు. కట్టపై రెయిలింగ్, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్‌ను నిర్మించారు. ఆ తర్వాత నిర్వహణ మరిచారు. ప్రస్తుతం మినీ ట్యాంక్ బండ్ రూపు కోల్పోయింది. రెయిలింగ్ తుప్పు పట్టింది. వాకింగ్ ట్రాక్‌పై పగుళ్లు ఏర్పడ్డాయి. పిచ్చిమొక్కలు పెరిగి నడవలేని పరిస్థితి ఏర్పడింది. చెరువు కట్ట భారీ వర్షాలతో కోతకు గురైంది. ఆరేళ్లుగా ఎలాంటి మరమ్మత్తులు చేపట్టలేదు.

## చిగురిస్తున్న ఆశలు



నారాయణపేట : రెండో విడత గొర్రెల పంపి ణీకి తాజాగా కెబినెట్ సమావేశంలో నిర్ణయించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఏప్రిల్‌లో పంపిణీ మొదలు పెట్టి ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభు త్వం నిర్ణయించింది. ఈ క్రమంలో గొర్రెలు ఎప్పుడు అందుతాయోనని గొల్ల కురుమలు ఆశగా ఎదురు చూస్తున్నారు. 2018లో జిల్లాలో 22,001 లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేసేందుకు ఎంపిక చేశారు. కాగా వీరిలో 11,007 మందిని మొదటి విడతకు గాను, 10,994 మందికి రెండో విడతకు గాను ఎంపిక చేశారు. మొదటి విడతలో 9,958 మందికి గొర్రెలను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేయగా, ఇంకా మొదటి విడతలో 1049 మందికి, రెండో విడత కింద 10,994 మందికి మొత్తం 12,043 మంది లబ్ధిదారులకు గొర్రెలు అందాల్సి ఉంది. గొర్రెలను పొందేందుకు లబ్ధిదారులు తమ వాటా కింద రూ.43,750 డీడీ రూపంలో కాకుండా తమకు కేటాయించిన వర్చువల్ అకౌంట్ నంబర్ ద్వారా బ్యాంకుల్లో నేరుగా కలెక్టర్ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. గొర్రెల పంపిణీకి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో సంప్రదించాలి.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకుని మాట్లాడారు. కళ్లు అత్యంత ప్రాధాన్యత మైనవని అలాంటి కళ్లకు ఏదైనా సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపేవారు, 40ఏళ్ల పైబడిన వా రు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నిరంతరం విధులు నిర్వ హించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల వ్యక్తగత శ్రద్ధ వహించాలన్నారు.

# నిరుపేదలకు అందని గృహాలక్ష్మి

**- జమ్మిగడ్డ 20 వ వార్డులో కూలడానికి సిద్ధంగా వున్న ఇంట్లో జీవిస్తున్న ఎస్టీ కుటుంబం**

**- పలుమార్లు మంత్రి కి విన్నవించినా సహాయం చేయలేదు**

**- 20 వ వార్డు కౌన్సిలర్, బిఎస్పి నాయకులు అన్నెపర్తి రాజేష్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(తీన్మార్ న్యూస్): వార్డును అభివృద్ధి చేస్తాననే నమ్మకంతో వార్డు ప్రజలు తనపై నమ్మకం వుంచి కౌన్సిలర్ గా గెలిపించారని, కాని ప్రజల సమస్యలు తెలియజేయడానికి తనకు మంత్రి అవకాశం కూడ ఇవ్వలేదని 20 వ వార్డు కౌన్సిలర్, బిఎస్పి నాయకులు అన్నెపర్తి రాజేష్ అన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో నాలుగు సార్లు కూడ మంత్రిని కలవలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తన వార్డులో ఇండ్లు లేని నిరుపేదలు 30 మంది వున్నారని, వారి పరిస్థితి దయనీయమైన స్థితిలో వుందని ఆయన అన్నారు. మరుగుదొడ్డి సౌకర్యం లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గురువారం జమ్మిగడ్డ లోని లంబాడి బజార్ లో కూలడానికి సిద్దంగా వున్న పెంకుటిల్లులో నివాసం వుంటున్న డోలి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారి పరిస్థితిని గతంలో మంత్రి ద్రుష్టికి తీసుకుని వెళ్లినప్పటికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం లభించలేదని అన్నారు. జమ్మిగడ్డ లో 200 ఇండ్లకు పట్టాలు ఇవ్వలేదని, పలుమార్లు ప్రభుత్వం ద్రుష్టికి తీసుకుని వెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు కుంభం నాగరాజు, కుంభం రాజేష్, వంశీ, నిహాల్, తదితరులు పాల్గొన్నారు.

# భేడ బుడిగ జంగాలను గుర్తించి సమస్యలు పరిష్కరించాలి

**- మా సమస్యలు పరిష్కరించే వారికే ఈ ఎన్నికల్లో మద్దతు ప్రకటిస్తాం**

**- బేడ బుడిగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షులు బాణాల వెంకన్న**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మాల మాదిగ కమ్యూనిటీ తర్వాత అత్యధికంగా ఉన్న బేడ బుడిగ జంగాలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఇప్పటికైనా బేడ బుడిగ జంగాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో చట్టసభల్లో అవకాశాలు కల్పించాలని బేడ బుడిగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షులు బాణాల వెంకన్న కోరారు. గురువారం ఆ సంఘం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో తమను మనుషులుగా గుర్తించి మా సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు వచ్చే పార్టీలకే ఈ ఎన్నికల్లో తమ మద్దతు ప్రకటిస్తామన్నారు. మాల మాదిగల తర్వాత అత్యధికంగా ఉన్న మా జనాభాకు అనుగుణంగా మాకు రాజకీయాల్లో వాటా కల్పించాలన్నారు. అక్షరజ్ఞానం లేని తాము సంచార జాతులుగా ఉన్నామని మా కులాన్ని గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో మా జనాభాను లెక్కించి అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలు, చట్టసభల్లో అవకాశాలు కల్పించాలన్నారు. మంత్రి కెసిఆర్ అగ్రవర్ణాలకు గురుకులాలను కట్టిస్తమన్నట్లుగానే మాకు ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసే ఎస్టి రిజర్వేషన్ను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కడమంచి వెంకటయ్య, పర్వతం ఆంజనేయులు, పురాణపు సతీష్, వానరాశి వెంకన్న, పర్వతం అంజయ్య, శంకరయ్య, సిరుపాటి సైదులు, పర్వతం లక్ష్మయ్య, బాణాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తురకగూడెంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

**- ప్రచారంలో పాల్గొన్న పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీలక్ష్మి**





పాలేరు ప్రతినిధి, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ గెలిపించాలని ఓటర్లను కోరుతూ పొంగులేటి శ్రీలక్ష్మి కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో గురువారం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మహిళ ఓటర్లకు కుంకుమ తిలకం దిద్ది పాలేరు లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ ఆశీర్వదించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఓటర్లకు వివరించారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం పాల్గొన్నారు. వారిలో బుర్ర మమత బాలకృష్ణ, కాంగ్రెస్ వార్డ్ మెంబర్లు గణపారపు రవి, కన్నెబోయిన నరేష్, మల్లెబోయిన సతీష్, మల్లెబోయిన నరేష్ , ఉపసర్పంచ్ కన్నెబోయిన రాజశేఖర్, బుర్ర వీరబాబు, మేకల లింగరాజు, దాసరి నరేష్, మేకల లింగస్వామీ, గణపారపు మల్సూర్, కన్నెబోయిన లింగరాజు, తిరపయ్య, వెంకన్న, కొమ్ము బాబు, కొమ్ము సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు తెలంగాణ హై కోర్టులో ఊరట

**- ప్రిన్సిపల్ సెక్రటరీ సహా జిల్లాలో పలువురు అధికారులకు షోకాజులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(తీన్మార్ న్యూస్): తాము సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వాలని తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు 34 మంది దుమ్ముగూడెం మండలం, జెడ్. వీరభద్రాపురానికి చెందిన పోడు రైతులు, పాతికేళ్లుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్నా ఇంకా పట్టాలు మంజూరు కాలేదని హై కోర్టులో మొర పెట్టుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు రశీదులు ఇచ్చినా ఇంకా పట్టాలు రాకపోవడం భద్రాచలం ఐటిడిఏ లో నాలుగేళ్ల క్రితం పెట్టిన విన్నపాలు కనీసం పట్టించుకోక పోవడంతో రైతులు నేరుగా హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రజా ప్రతినిధుల అధికారుల నిర్లక్ష్యం వలన అసలు సాగులో లేని వారికి కూడా మండలం లో కొంతమందికి పోడు పట్టాలు పంపిణీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ పంచాయతీ సెక్రటరీలు ఇచ్చిన పోడు రశీదులు చెల్లవని గమనార్హం. అయితే దీనికి స్పందించిన హై కోర్టు పోడు రైతులకు అనుకూలంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది. 2019 లో ఐటిడిఏ పిఓ కు దరఖాస్తు చేసినా ఇంతవరకు ఎందుకు పట్టించుకోలేదనిహొ పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన రశీదులు చెల్లనప్పుడు వారికి అధికారం ఎలా సంక్రమించిందని హై కోర్ట్ ప్రశ్నించింది. 34 మంది పోడు రైతులు 2019 లో పెట్టుకున్న దరఖాస్తుల పరిస్థితిపై జిల్లాకు చెందిన అంతర్జాతీయ మానవ హక్కులు మరియు నేర నిరోధక సభ్యుడైన గంగాధర కిశోర్ కుమార్ ఐటిడిఏ కార్యాలయంలో దాఖలు చేసిన సమాచార హక్కు దరఖాస్తుకు ఎందుకు సమాధానం ఇవ్వలేదని హై కోర్టు ప్రశ్నించింది. రైతులకు పట్టాలు మంజూరు చేయడంలో జరిగిన జాప్యానికి వివరణ ఇవ్వాలంటూ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్,భద్రాచలం ఐటిడిఏ పిఓ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, దుమ్ముగూడెం తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి మరియు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ హౌస్ అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. తదుపరి ఈ కేసును వచ్చే నెలకు వాయిదా వేసింది. అప్పటి వరకు ముప్పై నాలుగు మంది పోడు రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లోకి ఎవరూ ప్రవేశించరాదని సూచించింది. కాగా త్వరలోనే 34 మంది రైతుల సాగు చేసుకుంటున్న పోడు భూముల విషయమై వాస్తవ పరిస్థితులు విచారించి తెలియజేస్తామని ప్రభుత్వ న్యాయవాది హై కోర్టుకు నివేదించారు.

# వట్టిపోతున్న బోరుబావులు..!



ఈ వర్షాకాలం వానలు సమృద్ధిగా కురిశాయి. వాగులు, వంకలు పొంగిపొర్లి జలశయాలు నిండుకుండలను తలపించాయి. అధిక వర్షాలతో ఖరీఫ్‌లో రైతులకు దిగుబడులు సరిగా రాలేదు. ఆ లోటును యాసంగిలో తీర్చుకుందామనుకున్న కర్షకులకు నీటి ఎద్దడి కష్టాలు తప్పటం లేదు. యాసంగిలో ప్రధానంగా వరి, మొక్కజొన్న పంటను బోరుబావుల కింద రైతులు సాగుచేశారు. పైరు ఆశాజనకంగా ఉండటంతో మురిసిపోయారు. పంట మధ్యకాలంలో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టడంతో బోరుబావులు చుక్కనీరు రాక వట్టిపోతున్నాయి.

# ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపండి

**- సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చినవెంకులు**







రామన్నపేట, నవంబర్ 23(తీన్మార్ న్యూస్): నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడే వ్యక్తి అసెంబ్లీలో ఉంటే ప్రజా సమస్యలపై నిలదీస్తారని సిపిఎం నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామన్నపేట మండలంలోని నీర్నేముల, శోభనాద్రిపురం, లక్ష్మాపురం గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించి పలు సభలలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ దేవుడు లేని దేవాలయంలో ఉంటుందని అసెంబ్లీలో వ్యక్తిగత విమర్శలు తప్ప ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకులు కరువయ్యారని ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడే సిపిఎం అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపించాల్సిన అవసరం ప్రజలపై ఉందని వారన్నారు. గ్రామాలలోని ప్రజలు అమ్మలు, అక్కలు, చెల్లెలు అన్నలు, తమ్ముళ్లు, పెద్దలు సిపిఎం వెంట మేము సైతం మీతో అంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం కొట్లాడి అసెంబ్లీలో ప్రజావాణి గొంతై మాట్లాడే సిపిఎం అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఎర్ర జెండా చేతబట్టి అడుగులో అడుగు వేస్తూ స్వచ్ఛందంగా కదిలి వస్తున్నారని ప్రజల్లో మిగతా ఎమ్మెల్యే అభ్యర్థుల పట్ల వ్యతిరేకత కనిపిస్తుందని ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించేలా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బండ జగన్మోహన్ రెడ్డి, గోగు లింగస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము అంజమ్మ అంజయ్య, వార్డు సభ్యులు రషీద్, జంగిలి కుమార్, నాగటి మహేష్, సిపిఎం మండల నాయకులు బలుగూరి అంజయ్య, గాదె నరేందర్, గొరిగె సోములు, మల్లం మహేష్, లకపక రాజు, ప్రశాంత్, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపిస్తే పాలేరు ప్రజలకు అండగా నిలబడతా

**- పాలేరు ఆత్మ గౌరవం కాపాడుతా**

**- మహిళగా నన్ను కాంగ్రెస్ పార్టీ అవమానించింది**

**- ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఇక్కడే ఉండి సేవా చేస్తా**

**- కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగం చేసిన కుటుంబం మాది**

**- పాలేరు స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి రామసహాయం మాధవి రెడ్డి**









పాలేరు ప్రతినిధి, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): పాలేరులో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, పార్టీ జెండాను మోసే వారే లేక నిరాశలో కార్యకర్తలు ఉన్న సమయంలో పార్టీ కాపాడడం కోసం నాలుగేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డాను, కానీ కాంగ్రెస్ పార్టీ పాలేరు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. పాలేరు స్వసంత్ర అభ్యర్థి రామాసహయం మాధవి రెడ్డి బుదవారం ప్రచారంలో భాగంగా కూసుమంచి మండలంలో కొత్తూరు, దుబ్బతండా, ఎర్రగడ్డ తండా, పురియాతండా, బొడియా తండా, నరసింహుల గూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాను. సర్వే ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని చెప్పి పాలేరు తో సంబందం లేని , అ ప్పటికప్పుడు డబ్బుల సంచులతో వచ్చిన వ్యక్తులకు టికెట్ కేటాయించి తనకు అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిన పాలేరు ప్రజల మధ్య ఉండడానికే నిర్ణయించుకున్నా అన్నారు. అందుకే పాలేరు నుండి స్వసంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచినట్టు తెలిపారు. పాలేరు ఆడ బిడ్డను అయిన నన్ను పాలేరు ప్రజలు ఆదరించి తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఇక్కడే ఉండి పాలేరు ప్రజల తరుపున పోరాటం చేస్తానని, పాలేరు ప్రజలకు సేవ చేస్తానని మాట ఇచ్చారు. మహిళా పై కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి వ్యాఖ్యలు చేసే వారు దేవుడిపై ప్రమాణం చేస్తారా..? నేను ప్రమాణం చేయడానికి సిద్ధం అన్నారు. మాది వ్యాపార కుటుంబం కాదు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు, పార్టీకి సేవ చేస్తూ ఆస్తులను పోగొట్టుకున్నాము. అయిన ప్రజల మధ్యలో ఉండేందుకు, నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికి ఇంత డేర్ స్టెప్ వేసినట్టు తెలిపారు. పాలేరును వదిలేది లేదు, ఇక్కడే ఉంటాను చివరి వరకు అన్నారు. ఈ నెల 30 తారీకునా జరిగే ఎన్నికల్లో కుండ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# సి విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరీ**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): శాసన సభ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సి-విజిల్ ద్వారా 428 ఫిర్యాదులు అందాయని, వాటిలో 427 పరిష్కారించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా,ఓటరును భయబ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి-విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందని తెలిపారు.ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చు అన్నారు.సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు.సి విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.సివిజిల్ యాప్ సురక్షితమైనదనీ,దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు.ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించ వచ్చని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజలు సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# గృహరుణ విముక్తి.. 66వేల మందికి లబ్ధి

ఆదిలాబాద్ :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు గృహ నిర్మాణ సంస్థ మంజూ రు చేసిన రుణాలకు సంబంధించిన బకాయిలు రద్దుకు ముఖ్య మంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించారు. దీంతో ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం, మంచిర్యాల జిల్లాలకు చెందిన బకాయిలు దాదాపు రూ.300 కోట్లు రద్దు కాగా, 66,523 మంది లబ్ధిదారులకు ఊరట కలగనుంది. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక కొందరు స్వచ్ఛందంగా వాయిదాలు చెల్లించిన వారిని మినహాయిస్తే ప్రభుత్వం బకాయిల వసూళ్ల జోలికి పోలేదు.

